# కాంగ్రెస్ అంటే గోస.. బీఆర్ఎస్ అంటే భరోసా

- ఆశీర్వదించండి అభివృద్ధిని కొనసాగిస్తా
- సూర్యాపేటను దేశంలోనే నంబర్ వన్ చేస్తా
- ఇండస్ట్రియల్ పార్కుతో పది వేల మందికి ఉద్యోగాల కల్పన
- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- ఆత్మకూర్.ఎస్ మండలంలో ఎన్నికల ప్రచారం



ఆత్మకూర్.ఎస్ : నెమ్మికల్ ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, పక్కన జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్

ఆత్మకూర్.ఎస్, నవంబర్ 24 : కాంగ్రెస్ అంటే గోస.. బీఆర్ఎస్ అంటే భరోసా అని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూర్.ఎస్ మండలంలోని పాత సూర్యాపేట, నెమ్మికల్, కందగట్ల, గట్టికల్, బోరింగ్‌తండా, పాతర్లపహాడ్, ఇస్తాలాపురం, ముకుడుదేవులపల్లితో పాటు పలు గ్రామాల్లో మంత్రి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన తలరాతను నిర్ణయించే ఓటు విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. 2014కు ముందు అగమ్య గోచరంగా ఉన్న సూర్యాపేటలో ఎవరికి వేసిన ఓటుతో ఏం జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. 2014కు ముందు దామోదర్‌రెడ్డి పాలనలో కరెంట్ ఉంటే వార్త నేడు బీఆర్ఎస్ పాలనలో కరెంట్ పోతే వార్త అన్నారు. 30 ఏండ్ల దామోదర్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. 2014, 18లో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చినట్లు వెల్లడించారు. అయితే తాము ఏమి చేసామో మళ్లీ ఏమి చేస్తామో చెప్పే దమ్ము దామోదర్‌రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపిన మంత్రి సూర్యాపేటను దేశమే ఆశ్చర్యపోయేలా అభివృద్ధి చేస్తానని దండు మైసమ్మ సాక్షిగా శపథం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రౌడిరాజ్యం వస్తుందన్నారు. ముసలి పులి వెనుక గుంట నక్కలు ప్రజలను దోచుకోవడానికి కాచుకు కూర్చున్నాయన్నారు. 30 ఏండ్లు అభివృద్ధి పట్టని దామోదర్‌రెడ్డి ఒక్కసారి అంటూ ఓటు అడగడం హస్యాస్పదమన్నారు. కక్ష్యపూరిత రాజకీయాలు తన ఇంటా వంట లేవని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో రహదారులు, కరెంట్, తాగు, సాగునీరుతో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లు వివరించారు. మళ్లీ ఆశీర్వదిస్తే సూర్యాపేటకు ఇండస్ట్రీయల్ పార్క్ తెచ్చి పది వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని వెల్లడించారు. అలాగే ఐటీ పరిశ్రమను విస్తరించి 3 వేల ఉద్యోగాలు కల్పించనున్నటుల చెప్పారు. గడిచిన రెండు మ్యానిఫెస్టోలను నూటికి నూరు శాతం అమలు చేసిన బీఆర్ఎస్ ఈ దఫా ప్రకటించిన మ్యానిఫెస్టోను కూడా మాట తప్పకుండా అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల రాజేంద్రప్రసాద్, బెల్లంకొండ యాదగిరి, గంపల దావీద్, ఎడవెల్లి ముత్తయ్య, తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన చిరు వ్యాపారులు

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలో పట్టణంలోని చిరు వ్యాపారులు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సోమగాని వేణుగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సూర్యాపేటను అభివృద్ధిలో ముందుంచిన మంత్రి జగదీశ్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అన్నదానం

జిల్లా కేంద్రంలోని కోటమైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు మంత్రి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు అన్నదాత బొమ్మిడి అశోక్ పాల్గొన్నారు.



ఆత్మకూర్.ఎస్ : కందగట్లలో ప్రచారానికి హాజరైన ప్రజలు

# ఎన్నికల్లో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ విధులు ముఖ్యం

- ఎస్పీ రాహుల్ హెగ్డే



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేటసిటీ, నవంబర్ 24 : ఎన్నికల పర్యవేక్షణలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటికల్ సర్వేలైన్స్ టీమ్స్ సిబ్బంది విధులు చాలా ముఖ్యమైనవని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రోజు నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు పెరుగుతాయని, ఫోన్స్ కాల్స్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా చాలా సమాచారం అందే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదు, సమాచారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా వేగంగా పని చేయాలన్నారు. స్థానిక సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ డబ్బు సరఫరా, మద్యం సరఫరా, ఇతర వస్తువుల సరఫరాను సమర్థవంతంగా నివారించాలన్నారు. అధికారుల ఫోన్ నంబర్స్‌ను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. స్ట్రైకింగ్ ఫోర్స్ చాలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని నియోజక వర్గాల పరిధిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్స్, స్టాటికల్ సర్వేలైట్స్ టీమ్స్ పోలీసు నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 26 నుంచి డిసెంబర్ 4 వరకు సూర్యాపేట మార్కెట్‌కు సెలవులు

బొడ్రాయిబజార్, నవంబర్ 24 : సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుంచి డిసెంబర్ 4 వరకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండీ. ఫసియుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న ఆదివారం, 27న కార్తీకపౌర్ణమి, 28, 29, 30, డిసెంబర్ 1, 2 శాసనసభ ఎన్నికల సందర్భంగా, 3న ఆదివారం, 4న ఎన్నికల సందర్భంగా సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. తిరిగి డిసెంబర్ 5న మార్కెట్‌యార్డులో క్రయ విక్రయాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.రైతులు గమనించి తమ ఉత్పత్తులను పైన తెలిపిన తేదీల్లో మార్కెట్‌యార్డుకు సరుకులు తీసుకురావొద్దని సూచించారు.

# బీఆర్ఎస్‌తో సబ్బండ వర్గాల సంక్షేమం



చిట్యాల : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

- ఆ పార్టీ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి
- వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

నార్కట్‌పల్లి, నవంబర్ 24 : ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయ సెక్రటరీ మల్లబోయిన వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దోసపాటి విష్ణు, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, గుండె రవి, పుల్లెంల మహేశ్, యానాల లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని వేంబావి, చిన్నకాపర్తి, వనిపాకల గ్రామాలతోపాటు చిట్యాల మున్సిపాలిటీ నుంచి వివిధ పార్టీలకు చెందిన దాదాపు 100 కుటుంబాలకు పైగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వనిపాకలకు చెందిన వార్డు సభ్యులు బొడ్డుపల్లి అలివేలురమేశ్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరగా తిరిగి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు కర్నాటి వెంకట్‌రెడ్డి, ఏళ్ల సత్యనారాయణరెడ్డి, మేడి ఉపేందర్ పాల్గొన్నారు. వేంబావికి చెందిన గునగంటి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. బీఆర్ఎస్ మండల కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నక్క జానయ్య, భాస్కర్‌రావు, నక్క వెంకన్న, ఆదె నర్సింహ, బోగరి నర్సింహ పాల్గొన్నారు. చిన్నకాపర్తికి చెందిన వార్డు సభ్యుడు రూపని భిక్షం ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో రూపని లింగయ్య, వెంకటయ్య, యాదయ్య, కృష్ణయ్య, వెంకన్న ఉన్నారు. సింగిల్ విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, ఉప్పరబోయిన స్వామి, రామచంద్రం పాల్గొన్నారు.



సూర్యాపేటలోని 25వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత



పెన్‌పహాడ్ : అనంతారంలో ప్రచారం చేస్తున్న విజయభాను కళా సమితి సభ్యులు

## బీఆర్ఎస్ ప్రచార జోరు

సూర్యాపేట టౌన్, నవంబర్ 24 : పదేండ్లు అడ్రస్ లేకుండా పోయి ఎన్నికలు రాగానే నెరవేర్చలేని హామీలతో తిరుతున్న కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత, తండ్రి రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను, బ్యాలెట్ నమూనా ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించారు.



బొడ్రాయిబజార్ : పట్టణంలోని చర్చి కంపౌండ్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కార్యాలయంలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు



ఆత్మకూర్.ఎస్ : మిడతనపల్లిలో ప్రచారం చేస్తున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్



సూర్యాపేటరూరల్ : రాయిన్‌గూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్.ఎస్ : బొప్పారంలో ప్రచారం చేస్తున్న దివ్యాంగ విభాగం రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి